2023, ఏప్రిల్ నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 4

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

### చైర్మెన్ గారి సందేశం



ప్రియమైన మిత్రులారా

ఏప్రిల్ సంచికతో మీ ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఏప్రిల్ మాసంలో ఎండలు ముదురుతున్నందున ఎక్కువ ఆపరేషన్లు కావని బావించాము, కాని మా ఆలోచనలకు భిన్నంగా 1140 ఆపరేషన్లు నిర్వహించినాము. రెటీన, గ్లకోమా మరియు స్క్వింట్‌కు విశేషమైన స్పందన లభిస్తుంది. అవసరమైన పేషంట్స్ గురించి 3 స్పెషల్ రూమ్స్ అందుబాటులోకి తీసుకువచ్చాము. ప్రతి రూమ్‌లో AC, Paitent Bed, Attendend Bed, TV మరియు చక్కటి Washroomలు నిర్మించాము. పేషంట్స్ వాటిని వాడుకోవలసిందిగా కోరుతున్నాము.

మీ

(లయన్ కొండా వేణు మూర్తి)
చైర్మన్– లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,
డా. భాస్కర్ మాధెకర్ ఉదార కంటి ఆసుపత్రి,
రేకుర్తి.
Email: kvm5678@gmail.com
Mobile: 63097 20222

### మిత్రులకు నమస్కారములు

తమసోమా జ్యోతిర్గమయా పాఠకులకు స్వాగతం. కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి యొక్క సేవలను మరింత విస్తృతపరచాలని మరియు ఇక్కడ జరిగే నెలవారి కార్యక్రమాలతోపాటు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవలను తెలియజేయాలని మేము చేస్తున్న ప్రయత్నంలో భాగంగా వెలువరిస్తున్న ఈ–మ్యాగజైన్‌ను ఆదరిస్తున్నందులకు ధన్యవాదములు. మీరు చూపిస్తున్న ఈ ఆదరాభిమానములు మాకెంతో ప్రోత్సాహకరమైనవి.

మన ఆసుపత్రి నిర్వహించే నేత్ర పరీక్షా శిబిరాలను చక్కగా వినియోగించుకుంటున్న లయన్స్ క్లబ్బులకు శుభాభివందనములు తెలియజేస్తున్నాము. లయన్స్ క్లబ్బులే కాకుండా ఇతర సంఘాల ద్వారా కూడా నేత్ర పరీక్షా శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది. ఇది ఈ–మ్యాగజైన్ కాబట్టి వీలయినంత ఎక్కువ సోషల్ మీడియా గ్రూపుల ద్వారా మనకు తెలిసిన లయన్ మిత్రులు మరియు నాన్ లయన్ మిత్రులు, ఇతర సంఘాల సభ్యులు కూడా చదివే విధంగా షేర్ చేయండి. వారి ద్వారా మన సేవలు మరింత ఎక్కువ మందికి చేరువ చేయాలనే మా ఉద్దేశ్యం.

ఉచిత నేత్ర చికిత్సలే కాకుండా అతి తక్కువ ఖర్చుతో కూడిన నేత్ర వైద్య సేవలను వీలయినంత ఎక్కువ మంది ఉపయోగించుకునే విధంగా మీకు తెలిసిన వాళ్ళందరికీ తెలియజేయండి. తక్కువ ఖర్చుతో అత్యుత్తమ సేవలు, కార్పొరేట్ ఆసుపత్రులకు ఏ మాత్రం తీసిపోకుండా అధునాతన నేత్ర వైద్యం అందించబడుతుంది. కాబట్టి లయన్ మిత్రులు కూడా ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాము.

లయన్స్ సేవలకు మరింత ప్రాచుర్యం కల్పిస్తూ, ప్రజలకు చేరువై వారి సేవలలో మనందరం భాగస్వామ్యులవుదామని ఆశిస్తూ....

**కరీంనగర్ లయన్స్ క్లబ్**
**డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి**

# ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన
# డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

## మే/జూన్ నెలలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | |
|---|---|
| రెటినోపతి | మే 11 |
| గ్లకోమా సేవలు | జూన్ 1 |
| మెల్లకన్ను సేవలు | జూన్ 5 |

**ఉచిత శస్త్ర చికిత్స తరవాత వార్డులో ఉన్న పేషెంట్లు**








# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.



## కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి వైద్య ప్రముఖులు

# డాక్టర్ మెతుకు స్వాతి గారితో ముఖాముఖి

త.జ్యో.: నమస్తే డాక్టర్ స్వాతి గారు

డా.స్వాతి : నమస్తే

త.జ్యో.: డాక్టర్ స్వాతి గారు తమసోమా జ్యోతిర్గమయా పాఠకులకు మీ గురించి క్లుప్తంగా తెలియజేయండి.

డా.స్వాతి : నేను పుట్టి పెరిగినది నిజామాబాద్. నా విద్యాభ్యాసం కూడా అక్కడే జరిగినది. నేను MBBS, DO (Ophthalmology) చేశాను. పెళ్ళయిన తర్వాత కరీంనగర్‌కు రావడం జరిగినది. మావారు మెతుకు హరీష్ రాజ్ గారు, ఇక్కడే గ్రానైట్ ఫ్యాక్టరీ నడుపుతున్నారు.



త.జ్యో.: ఈఆసుపత్రిలో ఎప్పటినుండి పని చేస్తున్నారు?


డా.స్వాతి : 2017 నుండి నేను ఇక్కడ పని చేస్తున్నాను.


త.జ్యో.: డాక్టర్ గారు... ఇక్కడ మీ స్పెషలైజేషన్ ఏమిటి?




డా.స్వాతి : నేను క్యాటరాక్ట్ సర్జన్ మరియు టెరీజియమ్ స్పెషలిస్ట్ సర్జన్‌గా పనిచేస్తున్నాను. ఇటీవలే నోయిడాలో Phaco Fellowship కూడా చేశాను. ఇక్కడ క్లిష్టమైన సమస్యలను కూడా మేము పరిష్కరిస్తాము.

త.జ్యో.: డాక్టర్ గారు టెరీజియమ్ అంటే ఏమిటి? కొంచెం వివరంగా చెప్తారా?

డా.స్వాతి : నేత్రాలలో దుర్మాంసం పెరగడాన్ని టెరీజియమ్ అంటారు. ఇది పెద్ద సీరియస్ సమస్య కానప్పటికీ దాన్ని అశ్రద్ధ చేస్తే మాత్రం కంటిచూపు మందగించే ప్రమాదం ఉంది. టెరిజియం అనేది త్రిభుజాకార లేదా చీలిక ఆకారపు మాంసం పెరుగుదల, ఇది కంటి కండ్లకలకపై అభివృద్ధి చెంది కార్నియాపైదాకా పెరుగుతుంది.





త.జ్యో.: డాక్టర్ గారు టెరీజియమ్ వలన ఇబ్బందులేమయినా ఉంటాయా?

డా.స్వాతి : సాధారణంగా మాంసం పెరిగితే చూపులో పెద్దగా ఇబ్బంది ఉండదు కానీ అది కనుపాప వరకు పెరిగితే మాత్రం కంటిచూపుపై ప్రభావం చూపుతుంది. చూపు మందగిస్తుంది.



త.జ్యో.: ఈ టెరీజియమ్ ఎలా వస్తుంది, ఏ వయసు వారికి ఎక్కువ వచ్చే అవకాశం ఉంది?

డా.స్వాతి : ఎలా వస్తుంది అనేది చెప్పడం కష్టం కానీ కళ్ళు ఎక్కువగా పొడిగా ఉండడం, సూర్యరశ్మికి ఎక్కువగా గురికావడం వాతావరణ కాలుష్యం కారణాలు కావచ్చు. చిన్నపిల్లలో వచ్చే అవకాశం చాలా తక్కువ. పెద్దవాళ్లలో 40 ఏళ్ళు పైబడిన వారిలో వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది.

త.జ్యో.: టెరీజియమ్ రాకుండా ఏమయినా జాగ్రత్తలు తీసుకోవచ్చా?

డా.స్వాతి : రాకుండా మనం ఏమీ చేయలేము కానీ కళ్ళు పొడిగా ఉండకుండా చూసుకోవాలి మరియు నేరుగా ఎండకు గురికాకుండా చూసుకోవాలి. అంతే కాకుండా అది ప్రాథమిక దశలో ఉన్నప్పుడు సరియైన చికిత్స అందిస్తే ఇబ్బంది లేకుండా ఉంటుంది. అశ్రద్ధ చేస్తే ఆ మాంసం పెరిగి కన్ను మొత్తం పాకిపోయి కంటి చూపు మందగిస్తుంది. కాబట్టి అశ్రద్ధ చేయకుండా ప్రాథమిక దశలోనే చికిత్స చేసుకోవాలి.

త.జ్యో.: ఈ రోజుల్లో మొబైల్ మరియు TV వాడకం బాగా పెరిగింది. దీనివల్ల ఏమయినా సమస్య రావచ్చా?

డా.స్వాతి : అలా ఖచ్చితంగా చెప్పలేము కానీ ఎక్కువ సేపు చూడడం వలన కళ్ళు పొడిగా మారి సమస్యలకు దారితీయవచ్చు.

త.జ్యో.: మీరు క్యాంపుల ద్వారా పరీక్ష చేసినప్పుడు ఎలాంటి సమస్యలున్నవారు వస్తుంటారు ?

డా.స్వాతి : రకరకాల సమస్యలు ఉంటాయి. మోతే బిందు, దుర్మాంసం అనేవి వయసు పైబడిన దృష్ట్యా వస్తాయి. ఇవేకాకుండా గ్లకోమా, మెల్లకన్ను, డయాబెటీస్ రెటీనా సమస్యలతో కూడా పేషెంట్లు వస్తారు.

త.జ్యో.: అందరికి మీరు వైద్యం అందిస్తుంటారా?

డా.స్వాతి : దాదాపుగా అందరికీ ఇస్తాము. మోతే బిందు వలన చూపు పోయినవారికి చూపును ప్రసాదించవచ్చు. కానీ ఆప్టికల్ నర్వ్ చెడిపోతే మాత్రం ఏమిచేయలేము.

త.జ్యో.: నేత్రదానం చేసి వాళ్ళకు చూపు ప్రసాదించవచ్చా?

డా.స్వాతి : లేదు. కార్నియల్ అల్సర్ ఉన్న వాళ్ళకు (కార్నియా చెడిపోయిన వాళ్ళకు) మాత్రమే నేత్రదానం చేసిన కార్నియాలను అమర్చి చూపు ప్రసాదించడం జరిగుతుంది.

త.జ్యో.: ఆప్టికల్ నర్వ్ ఎలా చెడిపోతుందండి?

డా.స్వాతి : రకరకాల కారణాలుంటాయి. ముఖ్యంగా పొగాకు మరియు దాని ఉత్పత్తులు నమలడం ద్వారా, సిగరెట్ తాగడం, పాన్ జర్దా లాంటివి, గ్లకోమా, మోతె బిందును అశ్రద్ధ చేయడం వంటి మొదలగు కారణాలు.

త.జ్యో.: కార్నియల్ అల్సర్ ఎలా వస్తుంది?

డా.స్వాతి : ఏదయినా గట్టి వస్తువులు, చెట్టు కొమ్మలు కానీ, వ్యవసాయం చేసేటప్పుడు కానీ, పశువుల తోకలు కానీ కన్నుకు తాకినప్పుడు కారియల్ అల్సర్ వచ్చే అవకాశం ఉంది.

త.జ్యో.: ముందు జాగ్రత్తలు ఏమి తీసుకోవాలి?

డా.స్వాతి : కంట్లో ఏదయినా గట్టి నలుసు పడినప్పుడు కళ్ళను అతిగా రుద్దకూడదు. వెంటనే డాక్టరు గారిని సంప్రదించాలి.

త.జ్యో. : కంటి చూపును కాపాడుకోవడానికి జాగ్రత్తలు తెలియజేయండి.

డా.స్వాతి : 'ఎ' విటమిన్ ఉండే ఆహారం విరివిగా ఉపయోగించాలి, ముఖ్యంగా చిన్న పిల్లలకు. అలాగే మొబైల్ కానీ టీవీ కానీ ఎక్కువసేపు చూడకుండా ఉండడం చేయాలి.

త.జ్యో.: పిల్లల్లో చూపు సంబంధ సమస్యలు ఎలా వస్తాయి?

డా.స్వాతి : పెద్దవాల్లకు వయసు రీత్యా కంటి చూపు సమస్యలొస్తే పిల్లల్లో ఎక్కువ న్యూట్రిషియన్ వలన మరియు ఇతర కారణాలచేత నేత్ర సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

త.జ్యో.: సాధారణంగా కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు సూచించేటప్పుడు + అని లేదా -- అని రాస్తారు. వీటి గురించి వివరిస్తారా?

డా.స్వాతి : (+) అంటే హైపర్ మెట్రోపియా ఇది ఎక్కువ పెద్దవాళ్లలో మాత్రమే వస్తుంది. (--) అంటే మయోపియా, ఇది చిన్నపిల్లలలో వస్తుంది. చిన్నపిల్లలలో వచ్చే -- పాయింట్ అనేది పెరిగి పెరిగి 22 నుండి 25 ఏళ్ల వయసు వచ్చిన తర్వాత ఆగిపోతుంది. ఆపుడు Lasik అనే లేజర్ చికిత్స ద్వారా సరిచేసుకోవచ్చు. అప్పుడు ఈ పాయింట్ అనేది పూర్తిగా పోయి అద్దాలు లేకుండా సాధారణ చూపు వచ్చేస్తుంది.

త.జ్యో.: చివరగా పాఠకులకు ఏదైయినా సూచనలు ఇవ్వండి.

డా.స్వాతి : నేత్ర సమస్యలను అశ్రద్ధ చేయకూడదు. చిన్నపిల్లలయినా పెద్దవాళ్లయినా తరచుగా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి. సరియైయిన పోషక ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో జాగ్రతగా ఉండాలి.

త.జ్యో.: థాంక్యూ డాక్టరు గారు. చాలా విలువైయిన సమాచారమిచ్చారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్

# డా.భాస్కర్ మాఢెకర్ ఉధార కంటి ఆసుపత్రి ఏప్రిల్ నెలలో ప్రజలకు చేరువగా నిర్వహించిన వేత్ర వైద్య శిబిరాల సమాచారం

## 1 ఏప్రిల్ రోజున

మొగిలిపేట గ్రామములో సుమారు 200 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి అందులో సమస్యను గుర్తించిన 36 మందిని లయన్స్ వాహనంలో కరీంనగర్ రేకుర్తిలోని ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శుక్లం శస్త్ర చికిత్స చేసి వారి గ్రామానికి లయన్స్ వాహనంలో పంపించడం జరిగినది.

## 7 ఏప్రిల్ రోజున

లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మపురి ఆధ్వర్యంలో ధర్మపురిలో నేత్ర వైద్య శిభిరం నిర్వహించాము. సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కంటి చూపు సమస్యను గుర్తించాము వారికి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము.





## 3 & 4 ఏప్రిల్

రెండు రోజులు వర్షకొండ గ్రామంలో నిర్వహించిన నేత్ర శిభిరంలో 250 మందికి పైగా నేత్రా పరీక్షలు చేయించుకోగా 35 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వారికి రేకుర్తి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించాము.





## 10 ఏప్రిల్ రోజున

అల్లునూర్ గ్రామంలో నేత్ర వైద్య శిభిరం నిర్వహించాము. అందులో 90 మందికి పరీక్షలు నిర్వహించాము. నేత్ర సమస్యను గుర్తించిన 13 మందికి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము.

## 12 ఏప్రిల్ రోజున

మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంలో 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా 30 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించి మందులు అద్దాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు మరియు ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.









## 13 ఏప్రిల్ రోజున

వర్షకొండ గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంలో 140 మందికి పరీక్షలు నిర్వహించాము. అందులో 29 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం రేకుర్తి ఆసుపత్రికి తరలించి ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించి మందులు అద్దాలు అందజేశాము.

## 14 ఏప్రిల్ రోజున

మంథని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలో నేత్రా వైద్య శిభిరం నిర్వహించాము. అందులో సుమారు 85 మందికి పరీక్షలు నిర్వహించాము. వారిలో 15 మందికి చూపు సమస్య ఉండి శస్త్ర చికిత్స అవసరం కాగా కరీంనగర్ రేకుర్తిలోని కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము. కార్యక్రమలో క్లబ్ అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

## 15 ఏప్రిల్ రోజున

కథలాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కథలాపూర్ గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సుమారు 200 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించాము. 50 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్, రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము. ఈ కార్యక్రమంలో కథలాపూర్ లయన్స్ క్లబ్ అధికారులు సభ్యులు పాల్గొన్నారు.



## 17 ఏప్రిల్ రోజున

లక్కెట్టిపేట గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించాము. సుమారు 160 మందికి ఉచితముగా నేత్ర పరీక్షలు నిర్వహించాము. అందులో 43 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్, రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేయడం జరిగినది.

## 21 ఏప్రిల్ రోజున

రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామగుండం పట్టణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి 120 మందికి పైగా పరీక్షలు చేసి నేత్ర సమస్యలు గుర్తించిన 14 మందికి రేకుర్తి ఆసుపత్రిలో ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేయడం జరిగినది.





## 17 మరియు 18 ఏప్రిల్

రెండు రోజులలో కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి 200ల మందికి పైగా పరీక్షలు చేసి నేత్ర సమస్యలు గుర్తించిన 36 మందికి రేకుర్తి ఆసుపత్రిలో ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేయడం జరిగినది.





## 22 ఏప్రిల్ రోజున

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సుమారు 160 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించాము. అందులో 41 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్, రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము. ఈ కార్యక్రమంలో రాయికల్ లయన్స్ క్లబ్ అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

## 24 ఏప్రిల్ రోజున

మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 130 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా 32 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించి మందులు అద్దాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు మరియు ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## 25 ఏప్రిల్ రోజున

కోరుట్ల లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించి 140 మందికి పైగా పరీక్షలు చేసి నేత్ర సమస్యలు గుర్తించిన 31 మందికి రేకుర్తి ఆసుపత్రిలో ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేయడం జరిగినది.











## 28 ఏప్రిల్ రోజున

రాయికల్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో రాయికల్ గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సుమారు 120 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించాము. అందులో 25 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్, రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము. ఈ కార్యక్రమంలో రాయికల్ లయన్స్ క్లబ్ అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

## 29 ఏప్రిల్ రోజున

గోదావరిఖనిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సుమారు 120 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించాము. అందులో 20 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్, రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించి ఉచితముగా శస్త్ర చికిత్స నిర్వహించి మందులు కంటి అద్దాలు అందజేశాము.





# లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజలకొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీయొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతోనే ఈ పత్రిక ప్రచురిస్తున్నాము.

కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిభిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంతమందికి చేయించారు, మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానరు కనిపించేవిధంగా తీసుకొని మా ఈమెయిల్‌కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**
**వాట్సప్ నంబరు: 63097 20222**



గ్లకోమా పరీక్ష చేస్తున్న వైద్యురాలు

# పాఠకుల స్పందన

Dear Chairman
Konda Venu Murthy,



Thank you very much for sharing the performance report of Lions Club of Karimnagar Dr Bhaskar Madhekar Charitable Eye Hospital.

Great work by you and the hospital staff.

My Heartiest Congratulations to all of you.

Keep up the good work.

Regards,
**Vijay Kumar Raju**

Congrats Venu Garu



Lions Club of Karimnagar Dr Bhaskar Madhekar Charitable Eye Hospital is doing excellent service to rural area people.

My Hearty Congratulations to all of you.

**Lion K G Ramakrishna Murthy**
Past International Director

ప్రియమైన చైర్మెన్ గారికి శుభాకాంక్షలు



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. మాఢేకర్ ఉధార కంటి ఆసుపత్రి రేకుర్తి చేస్తున్న సేవలు అభినందనీయం. మన ప్రాంతంలో వేలాది మందికి నేత్ర సంబంద వైద్య సేవలు అందిస్తూ ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆసుపత్రి కార్యక్రమాలు ఈ మ్యాగజైన్ రూపంలో ప్రచురించి, ఆసుపత్రి సేవలు విస్తృతపరిచి మరింత ఎక్కువ మంది ప్రజలకు అత్యుత్తమమైన నేత్ర వైద్యం అందించాలనే తలంపు చాలా అభినందనీయం. మీరు చేస్తున్న ఈ సేవల యజ్ఞంలో మా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేస్తూ, భాగస్వామ్యులందరికి శుభాభినందనలు.

సదా లాయనిజం కోసం

మీ

**నాగుల సంతోష్**
తక్షణ పూర్వ జిల్లా గవర్నరు

## Do's - చేయవలసినవి

1. Follow medicine as advised by the Doctor.
డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.

2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.
మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.

3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.
చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.

4. Give a gap of 10-15 minutes between two different eye drops.
రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.

5. Use goggles to avoid discomfort from glare and dust for one month.
కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.

6. You can take your normal diet.
మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.

7. You can watch TV/Read/Write
మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.

8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.
మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

## Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.
ఏ కారణం చేత నైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.

2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.
మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యూ పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.

3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.
జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.

4. Do not lift heavy things in the first week after Surgery.
కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.

5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.
కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.

6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.
ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.

7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.
ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.

# ఉచిత నేత్ర వైద్య విశేష స్పందన




పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


కోరుట్ల, ఏప్రిల్ 24 : కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రేకుర్తి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించగా విశేష స్పందన లభించింది. పట్టణంలోని పీఆర్‌బీఎం కళాశాలలో నిర్వహించిన వైద్య శిబిరానికి రేకుర్తి వైద్య శిబ్బంది ఉచిత వైద్య సేవలను అందించారు. 100 మందికి వైద్య పరీక్షలను నిర్వహించిన వారిలో 52 మందికి మోతె బిందు ఉన్నాయని గుర్తించారు. వారిని శస్త్ర చికిత్స నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గంద్ర అజేయేందర్ రావు, గుంటుకు మహేష్, దుబాయి శ్రీనివాస్, గుంటుక చంద్ర ప్రకాష్, అన్నం అనిల్ కుమార్, ఉషాకిరణ్, చాప కిశోర్, పోతని ప్రవీణ్ కుమార్, ఏలిశెట్టి భూంరెడ్డి, క్రిష్ణ, నల్ల గంగాధర్, రవీంధర్, మంచాల జగన్, జీవన్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**Lions Club of Karimnagar**
**Dr. Bhaskar Madhekar**
**Charitable Eye Hospital**


## APRIL PERFORMANCE

- Total OP saw: 2900
- Total outreach camps: 35
- Total surgeries performed: 1140
- Free surgeries: 487
- Payment surgeries: 653
- Number of Retina OP: 66
- Number of OCTs: 37
- Number of injections given to retina patients: 6
- Number of Glaucoma patients: OP-38
- Number of VFA: 15
- Number of lasers: 5
- Number of squints OP: 28
- Number of squint surgery perform:- 1

**Konda Venu Murthy**
Chairman



కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మాధెకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి సేవల విస్తరణలో భాగంగా, ఒక నూతన సేవను ప్రారంభించబడినది. ఇంతవరకు మన వద్ద లేనటువంటి మెల్ల కన్ను (Squint) చికిత్స ఇటీవలే ప్రారంభించబడినది. ఈ మెల్ల కన్ను చికిత్స కొరకై ప్రత్యేక వైద్య నిపుణులైన డాక్టరు గారు ప్రతి నెల ఒక రోజు విచ్చేస్తున్న విషయం మీకు తెలిసినదే. ఫిబ్రవరి మాసంలో ఎంతో మంది పరీక్షలు చేయించుకోవడం జరిగినది. అలాగే ఒక మెల్ల కన్ను పేషెంటుకు సర్జరీ చేసి మెల్లకన్ను సమస్యను విజయవంతంగా సరిచేయడమైనది.





మిత్రులకు తెలియజేయునది ఏమనగా కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మాఢెకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రికి వచ్చేపేషెంట్లకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రిలో ప్రత్యేక గదుల నిర్మాణం చేయడం జరిగినది. మే 5వ తేదీన ప్రారంభోత్సవం చేస్తున్న ఈ గదుల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

1) Executive Patient bed
2) Patient attendant bed
3) Air Conditioner
4) TV
5) Well-furnished washroom
6) Bedside desk
7) Canteen facility
8) Geyser for hot water
9) 1500 is the charge for 24 hours

అవసరమున్న పేషెంట్లకు దయచేసి తెలియజేయండి.





# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటిఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటిశుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తుంది.
- ప్రతి నెలా క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము
- **వారానికి నాలుగుసార్లు** ప్రజలవద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము
- నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- **దయాబెటీస్, రెటినోపతి, గ్లకోమా మరియు మెల్లకన్ను** సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం **100 పడకలు** అందుబాటులో ఉన్నాయి
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి
- మొత్తం **వైద్యులు 6**
- మొత్తం **సిబ్బంది 55**
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్‌కమ్‌టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి









కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మాఢెకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రికి వచ్చే

పేషెంట్లకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో,

ఆసుపత్రి ఆవరణలో పోలీస్ పెట్రోలింగ్ చేయాలని

కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఒక వినతి పత్రం సమర్పించడం జరిగినది.

దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగినది.

# LIONS CLUB OF KARIMNAGAR

## DR.BHASKAR MADHEKAR CHARITABLE EYE HOSPITAL

REKURTHI, KARIMNAGAR

Innauguration Of

# SPECIAL ROOMS

BY

## Sri L. SUBBARAYUDU, I.P.S.

COMMISSIONER OF POLICE
KARIMNAGAR

## Guests of Honours

**Lion H. RAJI REDDY, mjf**
District Governor (E)

**Lion S. KODANDARAMULU, mjf**
Vice District Governor -II (E)

**09 - MAY -2023, 10.30am**

Lion Peddi Vidyasagar, pmjf
President Lions Club of Karimnagar

Lion Konda Venu Murthy, pmjf
Chairman




**SERVE HONESTLY FOR A BETTER SOCIETY**

- LIONS CLUB OF PEDDAPALLI

SRIPAVANIDIGITAL-9849497001